


దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 169 ఆదివారం 22-06-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..

### కాంగ్రెస్ నేతలు ఎన్ని కుట్రలు పన్నినా

## న్యాయం గెలిచింది

- పాడి కౌశిక్ రెడ్డి విడుదల పై హర్షం వ్యక్తం చేసిన మాజీ మంత్రి దయాకర్ రావు



హైద్రాబాద్, జూన్ 21

కాంగ్రెస్ నేతలు అక్రమ కేసులు ఎన్ని పెట్టిన బి ఆర్ ఎస్ నేతలు బయపడరని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి బెయిల్ మంజూరుపై హర్షం వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు కాంగ్రెస్ తీరు పై ఫైర్ అయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ న్యాయం గెలిచింది అక్రమ కేసులు ఎన్ని పెట్టిన న్యాయపూరితంగానే పోరాడుతాం న్యాయం పట్ల న్యాయస్థానాల పట్ల మాకు గౌరవం ఉంధన్నారు మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకుని ఇలాంటి అక్రమ కేసులు పై దృష్టి పెట్టకుండా మంచి పరిపాలన ఇచ్చి ప్రజల బాధలు తీర్చే దిశగా పనిచేయాలని హితువు పలికారు. ముఖ్యమంత్రి అక్రమాలను, మంత్రుల అవినీతిని, కాంగ్రెస్ నేతల దుర్మార్గాలను అడుగడుగునా కేటీర్, హరీష్ రావు, కౌశిక్ రెడ్డి లు ప్రశ్నిస్తున్నారు కాబట్టే వారి పై కక్షకట్టి అక్రమ కేసులు బనాయిస్తున్నారు.ఏన్ని వందల తప్పుడు కేసులు పెట్టినా రేవంత్ నియంత పాలన పై, బీఆర్ఎస్ ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటుందన్నారు.

## వ్యవసాయానికే నా తొలి ప్రాధాన్యం

### సీఎం అయితే ప్రాధాన్యాలేమిటన్న ప్రశ్నలకు కేటీఆర్ స్పందన

### యూకేలో ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరం సదస్సుకు హాజరు

హైదరాబాద్, జూన్ 21:

తెలంగాణలో తాను వ్యవసాయ రంగానికే మొదటి ప్రాధాన్యమిస్తానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పారు. పెట్టుబడుల ఆకర్షణ, ఉద్యోగాల సృష్టి, రాష్ట్రంలో మరింత ఆర్థిక వృద్ధిని సాధించడం, బడుగు బలహీన వర్గాల సంక్షేమం వంటి కార్యక్రమాలు చేపడతానని అన్నారు. శనివారం 'గవర్నింగ్ ఇన్నోవేషన్ – ఏ తెలంగాణ కేస్ స్టడీ ' అనే అంశంపై యూకేలోని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరం నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కేటీఆర్ సభికులతో ముచ్చటించారు. తెలంగాణ ముఖ్యమంత్రి అయితే.. మీ ప్రాధాన్యాలేమిటన్న ప్రశ్నకు ఆయన పై విధంగా స్పందించారు. మానవీయ కోణంలో అభివృద్ధి, విద్య, వైద్య, సంక్షేమ రంగాల్లో సమ్మిళిత అభివృద్ధిని సాధించాలన్నదే తన ఉద్దేశమని తెలిపారు.



### ఘనంగా అంతర్జాతీయ

## యోగా దినోత్సవం

### బాలయోగి స్టేడియంలో 5వేల మందితో ఘనంగా యోగా డే

హాజరైన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, పలువురు మంత్రులు

శరీరం, మనసు, ఆత్మను ఏకం చేసేది యోగా : మంత్రి దామోదర రాజనర్సింహ

వరంగల్ ఎన్ఐటీలో త్వరలో యోగా సర్టిఫికెట్ కోర్సు

**హైదరాబాద్ జూన్ 21:** అంతర్జాతీయ యోగా దినోత్సవం రాష్ట్రంలో శనివారం ఘనంగా జరిగింది. ప్రతి రోజు యోగా చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా జీవించవచ్చు అనే సందేశాన్ని ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశ్యంతో నిర్వహించిన యోగా డే కార్యక్ర మాల్లో అన్ని వర్గాల ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో 5వేల మందితో యోగా డే కార్యక్రమాన్ని ఆయుష్, ఆరోగ్య శాఖలు నిర్వహించాయి.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, శాప్ చైర్మన్ శివేసన రెడ్డి తదితర ప్రముఖులతోపాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. అందరూ కలిసి యోగాసనాలు వేశారు. ఈ కార్యక్ర మంలో మంత్రి దామోదర రాజ నర్సింహ మాట్లాడుతూ.. యోగా అనేది వ్యాయామం మాత్రమే కాదని, శరీరం, మనసు, ఆత్మను ఏకం చ్ఛేస అద్భుతమైన సాధనమని అన్నారు. ప్రపంచానికి భారతదేశం అందించిన గొప్ప వరం యోగా అని తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితంలో యోగాను భాగస్వామ్యం చ్ఛేసందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇక, ప్రపంచదేశాలకు యోగాను పరిచయం చేసిన భారత్.. యోగాకి అడ్డాని క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. అలాగే, హైదరా బాద్‌లోని కేబీఆర్ పార్కులో జరిగిన యోగా డేలో రాష్ట్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ పాల్గొన్నారు. కూకట్‌పల్లి ఎన్‌కేఎన్‌ఆర్ గార్డెన్‌లో స్వచ్ఛ భారత్ అబియాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా వేడుకల్లో ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర డీజీపీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో డీజీపీ జితేందర్, అదనపు డీజీపీ మహేషభగవత్ తదితరులు యోగాసనాలు వేశారు. జైళ్ల శాఖ ఆధ్వర్యంలో చర్లపల్లి కేంద్ర కారాగారంలో నిర్వహించిన యోగా డే వేడుకలో జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా, సూపరింటెండెంట్ శివకుమార్ గౌడ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**హైదరాబాద్ జూన్ 21: అంతర్జాతీయ యోగా దినోత్సవం రాష్ట్రంలో శనివారం ఘనంగా జరిగింది. ప్రతి రోజు యోగా చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా జీవించవచ్చు అనే సందేశాన్ని ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశ్యంతో నిర్వహించిన యోగా డే కార్యక్రమాల్లో అన్ని వర్గాల ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో 5వేల మందితో యోగా డే కార్యక్రమాన్ని ఆయుష్, ఆరోగ్య శాఖలు నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, శాప్ చైర్మన్ శివేసన రెడ్డి తదితర ప్రముఖులతోపాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. అందరూ కలిసి యోగాసనాలు వేశారు.**

## పేదలందరికీ ఇళ్లు కట్టించాకే ఓట్లడుగుతాం

### బీఆర్ఎస్ పదేళ్లలో చేయలేనివి 10 నెలల్లో చేసి చూపాం

### రాబోయే అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను దీవించండి

### భూ సమస్యలపై 8.58 లక్షల దరఖాస్తులు: పొంగులేటి




**గుండాల/హైదరాబాద్, జూన్ 21:** రాష్ట్రంలోని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు కట్టించాకే తాము ఓట్లడుగుతామని, అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పథకాలను అమలు చేస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. శనివారం ఆయన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. తొలుత జగ్గుతండా గ్రామంలో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొని పూజలు చేశారు. తర్వాత గుండాలలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో, హైదరాబాద్‌లోని సచివాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించిన సందర్భంగానూ ఆయన మాట్లాడారు. పేదల కలలను సాకారం చేసే దిశగా ఇందిరమ్మ ప్రభుత్వం ముందుకు సాగుతోందని, బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేయలేనివి తమ ప్రభుత్వం పది నెలల్లో చేసి చూపిందన్నారు. రెండో విడత ఇళ్ల మంజూరును త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. పోడు రైతులను అటవీ అధికారులు ఇబ్బందులు పెడితే సహించబోమన్నారు. రాబోయే రోజుల్లో జరిగే ప్రతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను దీవించాలని ప్రజలను కోరారు. దశాబ్దకాలంపాటు విధ్వంసమైన రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేస్తున్నామని చెప్పారు. పదేళ్లలో రైతులు ఎదుర్కొన్న సమస్యలు చెప్పుకోవడానికి రెవెన్యూ సదస్సులు దోహదపడ్డాయని చెప్పారు. జూన్ 3 నుంచి 20వ తేదీ వరకు 561 మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించామని తెలిపారు. మొత్తంగా మూడు విడతల్లో 593 మండలాల్లో 10,725 రెవెన్యూ సదస్సులు నిర్వహించగా 8.58 లక్షల దరఖాస్తులు వచ్చాయన్నారు. అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 67 వేలు, భద్రాద్రి కొత్తగూడెంలో 61 వేలు, వరంగల్‌లో 54 వేలు, జయశంకర్ భూపాలపల్లిలో 48 వేలు, నల్లగొండ జిల్లాలో 42 వేల దరఖాస్తులు వచ్చాయని వివరించారు. వచ్చిన దరఖాస్తుల్లో ఇప్పటి వరకు 3.27 లక్షలు ఆన్‌లైన్‌లో నమోదు చేశామన్నారు. సాదాబైనామా తప్ప మిగిలిన అన్ని సమస్యలకు సంబంధించి 60 శాతం దరఖాస్తులకు పరిష్కారం చూపినట్లు ఆయన చెప్పారు.

### అన్ని రాష్ట్రాల్లో లోక్‌సభ సీట్లు

## 20 శాతం పెంపు!

### 'జనగణన'తో పునర్విభజన చేసినా సమానంగా పెంచే యోచనలో కేంద్రం



**న్యూఢిల్లీ, జూన్ 21:** దేశంలో లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని నిర్ణయించిన కేంద్ర ప్రభుత్వం.. ఈ విషయంలో జనాభా పెరుగుదలతో సంబంధం లేకుండా నిర్ణయం తీసుకునే యోచనలో ఉంది. ఈ మేరకు దేశంలోని అన్ని రాష్ట్రాల్లో సమానంగా 20 శాతం చొప్పున లోక్‌సభ స్థానాలను పెంచాలని భావిస్తోంది. జనగణన ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన జరిగితే జనాభా నియంత్రణను కట్టుదిట్టంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందనే ఆందోళనల నేపథ్యంలో కేంద్రం ఈ దిశగా ఆలోచిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. 1971లో జనాభా లెక్కల సేకరణ జరిగినప్పుడు దేశ జనాభా 55 కోట్లు మాత్రమే ఉండేదని, ఇప్పుడు దాదాపు 145 కోట్లకు చేరుకున్నందున లోక్‌సభ సీట్లను పెంచక తప్పదని కేంద్రం భావిస్తోంది. అయితే నియోజకవర్గాల సంఖ్యను స్తంభింపజేయాలని ప్రతిపక్షాలు చేస్తున్న డిమాండ్‌ను తిరస్కరిస్తూనే.. దక్షిణాదికి ఇబ్బంది లేకుండా అన్ని రాష్ట్రాలకు సమానంగా నియోజక వర్గాల సంఖ్యను పెంచడం సముచితమైందన్న యోచనలో ఉంది. నిజానికి దక్షిణాదితో పోలిస్తే ఉత్తరాది జనాభా పెరిగిందని చెప్పేందుకు సాక్ష్యాధారాలేమీ లేవని, జనగణన తర్వాతే ఈ విషయంలో స్పష్టత వస్తుందని కేంద్ర ప్రభుత్వ వర్గాలు అంటున్నాయి. జూలై 21 నుంచి ఆగస్టు 11 వరకు జరిగే పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో జమిలి ఎన్నికల బిల్లును ప్రవేశపెట్టేందుకు మోదీ సర్కారు రంగం సిద్ధం చేస్తోంది. ఇప్పటికే జనాభా లెక్కల సేకరణకు నోటిఫికేషన్ జారీ చేసిన దృష్ట్యా నియోజకవ ర్గాల పునర్విభజన, మహిళలకు 33 శాతం కోటాపై ఈ సమావేశాల్లో స్పష్టతనివ్వాలని భావిస్తోంది. ఈ రెండు అంశాలను జమిలి ఎన్నికలకు ముడిపెడు తూ 2029లో దేశవ్యాప్తంగా లోక్‌సభకు, అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన రాజ్యాంగ సవరణ బిల్లులను వర్షాకాల సమావేశాల్లోనే ప్రవేశపెట్టేందుకు కేంద్రం సిద్ధమవుతు న్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. జనగణనపై పార్లమెంటులో ప్రకటన చేసేటప్పుడే సామాజిక, ఆర్థిక వివరాలను కూడా తాము సేకరించను న్నట్లు కేంద్రం వెల్లడించే అవకాశాలున్నాయి. కాగా, వర్షాకాల పార్లమెంటు సమావేశాల్లోనే ఢిల్లీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్‌వర్మపై మహాభియోగ తీర్మానాన్ని కూడా ప్రవేశపెట్టాలని కేంద్రం భావిస్తోంది.

# కొడకండ్ల మండలంలో ?6.16 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## - ప్రతి పల్లె అభివృద్ధే లక్ష్యం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొలి సమయం కొడకండ్ల జూన్ 21**

కొడకండ్ల మండలంలోని ఏడునుతాల, నర్సింగపురం, రేగుల, రంగపురం, కొడకండ్ల, పాకాల, రామవరం, చేరుముందు తండా, మొండ్రై గ్రామాల్లో, భారీ స్థాయిలో మౌలిక వసతుల అభివృద్ధి పనులకు పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు.. MGNREGS నిధుల ద్వారా రూ.4.64 కోట్లు వ్యయంతోసీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులకు శంకుస్థాపన. CRR% నిధుల ద్వారా రూ.1.40 కోట్లు వ్యయంతో ఇంకా కొన్ని గ్రామాల్లో రోడ్లు, డ్రెయిన్‌లకు శంకుస్థాపన. చేరుముందు తండాలో పూర్తి అయిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. కొడకండ్ల గ్రామంలో %వీ+చీ=జు+టా% నిధులతో నిర్మించిన రూ.1.50 కోట్ల విలువైన సీసీ రోడ్లు మరియు డ్రెయిన్ పనులను ప్రారంభించారు. 30 మంది లబ్దిదారులకు ?12,55,000 విలువైన సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. ఇప్పటి వరకు మౌలిక వసతుల కొరతతో ఇబ్బందులు పడుతున్న గ్రామాల్లో అభివృద్ధి పనులు ప్రారంభించాం. ప్రతి గ్రామానికీ రోడ్డు, డ్రెయిన్, పంచాయతీ భవనాలు వంటి సదుపాయాలు తప్పనిసరి. ఈ దిశగా మా ప్రభుత్వం పని చేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి అహర్నిశలు కొనసాగుతుంది. పాలకుర్తి నియోజకవర్గాన్ని తెలంగాణలో ఆదర్శంగా తీర్చిదిద్దే కృషి చేస్తున్నాం, అని వారు స్పష్టం చేశారు..ఈ కార్యక్రమాల్లో బ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామస్తులు ఎమ్మెల్యే కి అభివృద్ధి పనులపై కృతజ్ఞతలు తెలియజేశారు.ఇది కొడకండ్ల మండల అభివృద్ధిలో మరో బలమైన అడుగుగా నిలిచింది..

# మన ప్రాచీన జ్ఞాన సాంప్రదాయానికి నిదర్శనం యోగ

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**తొలి సమయం వరంగల్ జూన్ 21**

మన ప్రాచీన జ్ఞాన సాంప్రదాయానికి నిదర్శనం యోగ అని,చారిత్రాత్మక ప్రదేశంలో యోగా చేయడం మన సాంస్కృతి గొప్పతనాన్ని గుర్తు చేస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆయుష్, పురావస్తు శాఖల సంయుక్త ఆధ్వర్యంలో వరంగల్ కోటలోని కీర్తి తోరణాల మధ్య దాదాపు 1000 మందితో నిర్వహించిన యోగ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, పద్మశ్రీ అవార్డు గ్రహీత సోమ్లా నాయక్ తో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూఈ సంవత్సరం 11 అంతర్జాతీయ యోగా దినోత్సవం యోగ ఫర్ వన్ ఎర్త్ - వన్ హెల్త్ అనే అంశంపై ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్నారని అన్నారు. యోగ విశిష్టత దాని ప్రాముఖ్యత దానివల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి కలెక్టర్ వివరించారు.ఆధ్యాత్మిక అనుభూతికి ప్రతి ఒక్కరు యోగాను జీవనశైలిలో అలవర్చుకోవాలన్నారు. మన ప్రాచీన జ్ఞాన సాంప్రదాయానికి యోగ నిదర్శనమని, ఆరోగ్యానికి జీవ ఔషధమని కలెక్టర్ తెలిపారు. తనువు మనస్సు ఆత్మను ఏకం చేసి సాధనమే యోగా అన్నారు. యోగా అనేది ఒక సంపూర్ణ జీవన విధానం అని మన ఆరోగ్యానికి మొన్న శ్రేయస్సుకు చాలా అవసరమైనదని అన్నారు. ప్రతి ఒక్కరు యోగాకు ఉదయం కొంత సమయాన్ని కేటాయించి శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉంటూ అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని కోరారు.ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులతో కలిసి యోగ ఆసనాలు చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు భోగి సువర్ణ సురేష్, బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్, పోశాల పద్మ స్వామి, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆయుష్ డిప్యూటీ డైరెక్టర్



అనసూయ, జిల్లా పరిషత్ సీఈవో రామిరెడ్డి,ఆయుష్ జిల్లా ఇంచార్జ్ మైదం రాజు, డిపిఆర్ఓ అయూబ్ అలీ, డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, సిపిఓ గోవిందరాజన్, డి బి సి డి వో పుష్పలత, తాసిల్దార్ లు నాగేశ్వరరావు, ఫణి కుమార్ , యోగా గురువు అమృతవల్లి, నోడల్ ఆఫీసర్ డాక్టర్ రాజేందర్, పురావస్తు శాఖ అధికారి కృష్ణారెడ్డి, ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ పంట వరి ముందస్తుగా నార్లు పోసుకునుటకు అవగాహన కల్పించాలి

## పత్తి మరియు మిరప పంటల దిగబడి మరియు మార్కెటింగ్ లో నాణ్యత పెంచాలి - రైతులకు అవగాహన కల్పించాలి... జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**తొలి సమయం వరంగల్ జూన్ 21**

జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలు లో శనివారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ మరియు వ్యవసాయ శాఖ అనుబంధ శాఖల అధికారులు హార్టికల్చరల్ అధికారి,జిల్లా కో ఆపరేటివ్ అధికారి,జిల్లా మార్కెటింగ్ అధికారులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాన కాలపు పంటల ప్రణాళిక - 2025 ముందస్తు ఏర్పాట్ల పైన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారధ సంబంధిత వ్యవసాయ అధికారులు మరియు వ్యవసాయ విస్తరణ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడమైనది. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో అన్నదాత కు అందుబాటులో ఉంటూ జూన్ మాసం లోనే వరినారులు పోసుకొని ముందస్తుగా పంటలు వేయాలని రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లాలోని రానున్న ఖరీఫ్ సీజన్ లో పంట మార్పిడి పంటలు, కూరగాయలు ఎక్కువగా వేయుటకు, మిరప పండించు రైతులకి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి నాణ్యమైన మిరప దిగబడిన సాధించడానికి అలాగే కందులు ఇతర పంటలు వెయ్యాలని శాస్త్రవేత్తలతో రైతులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలు వేయాల్సిందిగా ముందస్తు విత్తనాలు వేయుటకు ప్రణాళికలు సిద్ధం చేస్తూ రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.రైతులకి అవసరమైన వరకే పురుగుమందులు ఎరువులు పంటలకు వేయాలని సూచించారు. అవసరం ఉన్న ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచాలని తెలియజేశారుగత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఈ టోకెన్ సిస్టం ఏర్పాటు చేయుటకు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖను ఆదేశించారు. ఈ సమీక్షలు జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అనసూయ జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ జిల్లా కోపరేటివ్ అధికారి నీరజ సహాయ వ్యవసాయ సంచాలకు నర్సంపేట దామోదర్ రెడ్డి మండల వ్యవసాయ అధికారులు వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

# పి.డి.ఎస్ బియ్యం పట్టివేత

**తొలి సమయం మహబూబాబాద్ జూన్ 21:**

19.6.2025 వ తేదీన జిల్లా పౌరసరఫరాల శాఖ మహబూబాబాద్ కు అక్రమంగా ప్రజా పంపిణీ సంబంధించిన బియ్యాన్ని కార్డ్ హోల్డర్ దగ్గర కొంతమంది మధ్యవర్తులు కొనుగోలు చేసి వాటిని అక్రమంగా నల్ల బజారుకు దారి మళ్లిస్తున్నారననే నమ్మదగిన సమాచారం మేరకు జిల్లా పౌరసరఫరాల అధికారి వారి సిబ్బంది గార్ల పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ కి ఫిర్యాదు చేశారు. అలాగే ఈ మధ్యవర్తులులు ఎవరైతే ఉన్నారో వారు ఖమ్మం జిల్లా కారేపల్లికి సంబందించిన వారిగా తెలిసింది. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేసే బియ్యాన్ని కార్డు దారుల ద్వారా కొనుగోలు చేస్తున్నారని తెలిసి గార్ల పోలీస్ స్టేషన్ వారు ప్రత్యేక ద్వారా శనివారం పోలీసు వారు, జిల్లా పౌరసరఫరాల అధికారి వారి సిబ్బంది చాకచక్యంగా గార్ల మండలం సూర్యతండ లో భూక్య గంగ భర్త వెంకట్ రాం ఇంటి వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 20 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పోలీసు శాఖ, పౌరసరఫరాల శాఖ వారు పట్టుకున్నారు. పోలీసులు వస్తున్న సమాచారాన్ని పసిగట్టి అక్రమార్కులు తప్పించు కున్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థకు సంబంధించిన బియ్యాన్ని అధికారులు స్వాధీనం చేసుకొని ఎం. ఎల్. ఎస్ పాయింట్ కి తరలించారు. బాధ్యులైన భూక్య గంగా భర్త వెంకట్ రాం పై కేసు నమోదు క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అదే విధంగా దీనిపై సమగ్ర నివేదిక జిల్లా కలెక్టర్‌కి అందించి వారి ఆదేశాల మేరకు శాఖపరమైన



చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఇందులో జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రేం కుమార్, డిటీ రమేశ్, ఎ.ఎస్.ఐ రవీందర్, ఎం.డి సిరాజ్ పాషా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పత్రాలు అందజేత శంకుస్థాపన

## దాట్ల మరియు దంతాలపల్లి దొనకొండ గ్రామాలలో

**తొలి సమయం దంతాలపల్లి జూన్ 21**



దంతాలపల్లి మండలంలోని దాట్ల దొనకొండ మరియు పలు గ్రామాలలో పార్టీ నాయకులు ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి పత్రాలు అందజేయడం జరిగినది. జిల్లా కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి, దాట్ల మాజీ ఎంపీటీసీ కొమ్మినేని సతీష్. దాట్ల గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేసి, కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులు సయ్యద్ అబేధ-షరీఫ్, పేరాల సృజన-మధు గారులు కొమ్మినేని సతీష్ గారికి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు ప్రొసీడింగ్ ఆర్డర్ కాఫీని అందించారు.ఈకార్యక్రమంలో మండల యూత్ ప్రధానకార్యదర్శి కాయిత శ్రీను, గ్రామ పార్టీ ఉప అధ్యక్షుడు మిడితపల్లి వీరన్న, మైనారిటీ సెల్ అధ్యక్షుడు షరీఫ్, యస్సి సెల్ అధ్యక్షుడు పోలేపంగు ఇద్దులు, నర్కుటి సాయి, చింత సంతోష్, మాజీ వార్డు మెంబర్ జహంగీర్, మాజీ వార్డు మెంబర్ గుజ్జ చెన్నయ్య, కొమ్మినేని వెంకన్న, సిరిసాల తిరుపతి, సంపేట కర్ణాకర్, పేరాల శ్రీధర్, కొత్త ఉప్పలయ్య, గుజ్జ వెంకన్న, యాకుబ్, కంట్లం, మహేష్, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# 11 అంతర్జాతీయ యోగా దినోత్సవం శుభాకాంక్షలు.

## ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల తోరూర్ ఆధ్వర్యంలో

**తొలి సమయం తొర్రూరు జూన్ 21**




తొర్రూరు నితిన్ ఫౌండేషన్ భవనం నందు 11 అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవికుమార్ గారి పర్యవేక్షణలో యోగా శిక్షకులు మురళీకృష్ణ స్పందన గార్లు అందరితో యోగ అభ్యాసం చేయించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ కే రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ యోగా శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉండడానికి ఎంతో ఉపయోగపడుతుందని చెప్తూ యోగ వ్యాప్తికి కృషి చేస్తున్న ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు వికాస తరంగిణి సభ్యులు గీత అనురాధ కృష్ణమూర్తి సత్యనారాయణ వందేమాతరం ఫౌండేషన్ రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యోగ పోటీలలో విజేతలుగా నిలిచిన పిల్లలకి బహుమతులు అందజేశారు యోగా అభ్యాసం అనంతరం అమృత ఆహారం పళ్ళు పంపిణీ చేశారు. డాక్టర్ పి కిరణ్ కుమార్ సీనియర్ వైద్యాధికారి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల మరియు అంతర్జాతీయ యోగా దినోత్సవం జిల్లా నోడల్ ఆఫీసర్

# ప్రమాదాలకు కేరాంఎగా మారిన వరంగల్ హంటర్ రోడ్

**తొలి సమయం వరంగల్ జూన్ 21**



వరంగల్ హంటర్ రోడ్ లో ప్రయాణం చేయాలంటెనె వాహన దారులు జంకుతున్నారు. ఎటు చూసినా రొడ్డు పై లొంతలు దర్శనం అవుతున్నాయి.ఈ రోడ్ పై తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి కాని అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని పలువురు వాహన దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఎంత జాగ్రతగా వెళ్ళినా రోడ్ లో గుంతలు ఉండడంతో భయంకరమైన ప్రమాదాలు జరుగుతున్నాయి.ప్రతి రోజు పలు చోట్ల ప్రమాదాలు జరుగుతున్నాయి ఎటు వెళ్ళినా భారీ గుంతలు పాపడమ్స్ బ్లూ కన్వెన్షన్ ఎదుట రోడ్ దగ్గర పలు చోట్ల గుంతలు ఉండడంతో ఆక్సిడెంట్స్ జరుగుతున్నాయి. చూస్తూ చూడనట్లు గా ప్రవర్తిస్తున్న అధికారులు మరియు కాంట్రాక్టర్లు ఇప్పటికైనా అధికారులు మరమ్మత్తులు చేపట్టాలని వాహనా దారులు కోరుతున్నారు.రోడ్లను మరమ్మత్తులు పూర్తి చేయాలని ప్రజలకు ప్రమాదాల నుండి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.రోడ్డు ప్రమాదాల వల్ల చాలా కుటుంబాలు అస్తవ్యస్తం అవుతున్న విషయం తెలిసిందే అలాంటి అపుడు త్వరగా రోడ్ మరమ్మత్తులు పూర్తి చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# ఘనంగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పెళ్లిరోజు వేడుకలు

**తొలి సమయం వరంగల్ జూన్ 21**



రాజ్యసభ సభ్యులు పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర వివాహ వార్షికోత్సవం సందర్భంగా రవిచంద్ర యూత్ వింగ్ ఆధ్వర్యంలో ప్రముఖ దేవస్థానమైన శ్రీ ఓరుగల్లు భద్రకాళి దేవాలయంలో వేద పండితులు నాగరాజ్ శర్మ,అరవింద్ శర్మ ఆధ్వర్యంలో రవిచంద్ర విజయలక్ష్మి గోత్రనామాలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,వేద ఆశీర్వచనం తో పాటు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందించారు, అనంతరం దేవాలయ ప్రాంగణంలో సుమారు 1000 మంది భక్తులకు అన్నదాన ప్రసాదం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వద్దిరాజు రవిచంద్ర వ్యక్తిగత సహాయకులు వీణవంక కిరణ్ కుమార్,యూత్ వింగ్ సభ్యులు సిరిమల్ల కిరణ్, ఏరుకొండ వినయ్. నాగపురి రమేష్ గౌడ్. నానావరపు సందీప్, వడ్లకొండ శ్రీకర్ గౌడ్. మహేష్. శివాజీ. శ్రవణ్. ఆరెల్లి సుభాష్. చింటూ తదితరులు పాల్గొన్నారు.

# నర్సింగ్ కళాశాల విద్యార్థినులకు అస్వస్థత

**తొలి సమయం మహబూబాబాద్ జూన్ 21:**





జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థినులు 9 మంది మొలకలు తిని తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. కడుపు నొప్పితో బాధపడుతున్న వారిని చికిత్స నిమిత్తం జిల్లా ఆసుపత్రికి కళాశాల సిబ్బంది. హుటాహుటిన తరలించారు. విద్యార్థినులకు చికిత్స అందించిన వైద్యులు ప్రస్తుతం వారి ఆరోగ్యం నిలకడగా ఉందని, ఆందోళన చెందవద్దని చెప్పారు

# క్షేత్రస్థాయిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు పటిష్టంగా అమలు కావాలి

**ప్రభుత్వ పథకాల అమలుతోనే అభివృద్ధి, సంక్షేమం ఎంపీ కడియం కావ్య సమావేశంలో**

**పాల్గొన్న మండల వైస్ చైర్మన్ బండా ప్రకాష్, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి**

**రేవూరి ప్రకాష్ రెడ్డి, కలెక్టర్ స్నేహ శబరీష్, జిల్లా అధికారులు**



**తొలి సమయం వరంగల్ జూన్ 21**

హనుమకొండ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలు చేయాలని జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ)ఛైర్మన్, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ)సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్ వ్యవసాయానికి సంబంధించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించగా వీటిపై వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న రైతు భరోసా పథకంతో పాటు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న కృషి సమ్మాన్ నిధి, కృషి సించయ్ యోజన పథకాలు రైతులకు అందే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలోని వివిధ మండలాల్లో పామాయిల్ సాగుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని, జిల్లాలో ఎక్కువ మంది రైతులు ఎక్కువమంది రైతులు సాగు చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ సబ్సిడీ ఎక్కువగా ఉన్న పామాయిల్ సాగులో రైతులను ప్రోత్సహించే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ నకిలీ విత్తనాలు, ఎరువులను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య వైద్య ఆరోగ్యశాఖ అంశాలు సంబంధించి వివరాలను వెల్లడించగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎక్కువ సంఖ్యలో డెలివరీలు పెరిగే విధంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలన్నారు. పీఎంఆర్ఎఫ్ ఎంతమంది తీసుకుంటున్నారనే వివరాలను, క్యాన్సర్ స్క్రీనింగ్ ద్వారా గుర్తించిన వారి వివరాలను, వారికందిస్తున్న వైద్య సేవలు, కోలుకున్న వారి వివరాలను వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అందజేయాలన్నారు. వచ్చే దిశ మీటింగ్ నాటికి క్షేత్రస్థాయిలో పరిశీలించిన అంశాలు, శాఖలకు సంబంధించిన అన్ని వివరాలు ఉండేలా అధికారులు చూసుకోవాలని అన్నారు. ఎమ్మెల్యేకడియం శ్రీహరి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన ప్రసూతి సేవలను అందించాలన్నారు. పల్లె, బస్తీ దావఖానాల ద్వారా నాణ్యమైన వైద్య సేవలను అందించాలన్నారు. శాసన మండలి వైస్ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ కార్డుల వినియోగించుకుంటున్న వారి సంఖ్యను ఎంత అన్నది గుర్తించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఎక్కువ శాతం డెలివరీలు అయ్యే విధంగా గ్రామాలలో ఆశా కార్యకర్తల ద్వారా విస్తృత అవగాహన కల్పించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. జిల్లా సంక్షేమ అధికారి జయంతి మహిళా శిశు సంక్షేమ శాఖ సంబంధించిన వివరాలను వివరించగా దీనిపై ఎంపీ కడియం కావ్య స్పందిస్తూ బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో మరిన్ని అదనపు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆరోగ్యం అంటే శారీరక, మానసిక పరిస్థితులు బాగుండే విధంగా అవగాహన కల్పించాలన్నారు. కడియం శ్రీహరి మాట్లాడుతూ గర్భిణీలు ఆరోగ్యవంతంగా ఉండేలా, ఆరోగ్యవంతమైన పిల్లలకు జన్మనిచ్చేలా వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్ అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. మండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్ ఐసిడిఎస్ ద్వారా బరువు తక్కువగా ఉన్న పిల్లలకు సరైన పోషకాహారాన్ని అందించి సాధారణ స్థితికి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. గర్భిణీలు, బాలింతల సంఖ్యలో వ్యత్యాసం ఉందని, వాటిని సరిచూసుకోవాలని సూచించారు. సఖి కేంద్రం పరిధిలో ఇప్పటివరకు మహిళలు శిశువులకు అందించిన సేవల గురించిన వివరాలుతోపాటు బాధిత మహిళలు, శిశువులకు సంబంధించిన కేసుల వివరాలను అందజేయాలన్నారు. మహిళా శిశు సంక్షేమ కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని, శాఖ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. బాల్యవివాహాలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి అక్షయ పాత్ర ఫౌండేషన్ ద్వారా అంగన్వాడీ కేంద్రాలకు భోజనం ఎలా అందుతుందని, పర్యవేక్షణ చేస్తున్నారా అని జిల్లా సంక్షేమ అధికారిని అడిగి తెలుసుకున్నారు. పోషణ అభియాన్ లో ఏఏ ఆహార పదార్థాలను ఇస్తున్నారనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రాలపై జిల్లా అధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. జిల్లా విద్యాశాఖకు సంబంధించిన అంశాలపై ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పందిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం తక్కువగా ఉందని, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం ఎక్కువగా ఉందని, ఇది సరైంది కాదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండేలా విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జాతీయ విద్యా విధానం ప్రకారం స్టూడెంట్ టీచర్ రేషియో ప్రకారం కూడా లేదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ స్కూల్స్ ప్రారంభించినట్లయితే విద్యార్థుల సంఖ్య పెరుగుతుందన్నారు. మండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్ మాట్లాడుతూ జిల్లాలో ఎంతమంది ప్రభుత్వ ఉపాధ్యాయులు ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల నమోదు తక్కువ కావడానికి కారణాలు ఏంటని అడిగారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ, ప్లే స్కూల్స్ ఎక్కువగా ఉండే విధంగా చొరవ తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలతో పోటీపడే విధంగా విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు ఉన్నప్పటికీ విద్యార్థుల నమోదు శాతం తక్కువగా ఉందన్నారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతం తక్కువగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు నమోదు శాఖాన్ని మరింత పెంచే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కు సంబంధించిన వివిధ కార్యక్రమాలను గురించి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ వివరించగా దీనిపై కడియం శ్రీహరి స్పందిస్తూ రాంపూర్ మడికొండ ప్రాంతాల మధ్య ఉన్న డంపింగ్ యార్డ్ తో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారం కోసం పరిశీలించి తదుపరి చర్యలు చేపట్టాలని. హుజూరాబాద్ ప్రాంతం వైపు డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు ప్రతిపాదన ఉందని, దీనిపై పరిశీలన చేయాలని కమిషనర్ కు సూచించారు. అమృత్ పథకం గురించి మండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్ మాట్లాడుతూ అమృత్ పథకం కింద నిధులు ఉన్నాయని, అదేవిధంగా స్మార్ట్ సిటీ పనులను పూర్తి చేయాలన్నారు. ఎంపీ కడియం కావ్య స్పందిస్తూ అమృత్ 2.0 నిధులు తక్కువగా ఉన్నాయని అన్నారు. మైనింగ్ శాఖకు సంబంధించి ఏడి రవిశంకర్ వివరాలను వెల్లడించగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మండలి వైస్ చైర్మెన్ బండా ప్రకాష్ మాట్లాడారు. వివిధ శాఖల అధికారులతో సమీక్ష అనంతరం దిశ కమిటీ ఛైర్మన్, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా నిధులు వచ్చే అవకాశం ఉన్నందువలన వచ్చే దిశ కమిటీ సమావేశంలో వివిధ శాఖల అధికారులతో పాటు రైల్వే, పర్యాటక, దేవాదాయ, ఆర్కియాలజీ శాఖలు, యూనివర్సిటీ అధికారులు పాల్గొనాలన్నారు. జులై 21న పార్లమెంట్ సమావేశాలు ఉన్నందువలన వివిధ శాఖల అధికారులతో అభివృద్ధి, సంక్షేమ పథకాలపై సమీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివిధ పథకాల ద్వారా ఇప్పటివరకు వచ్చిన నిధులు, ఇంకా రావాల్సిన వాటిపై అధికారులను పూర్తి సమాచారం అడిగి తెలుసుకుంటున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలు చేసేందుకు కేంద్ర మంత్రులను కూడా కలిసే అవకాశం ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి ఆయా శాఖలు తమకు సమాచారం ఇచ్చినట్లయితే వాటిని పరిశీలించిన తదుపరి అమలు చేసేందుకు ఉపయోగపడుతుందన్నారు. వచ్చే దిశ కమిటీ సమావేశం నాటికి సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, వాటి స్థితిగతులపై పూర్తిస్థాయి నివేదికలతో పాల్గొనాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు ఏవేవి ఉన్నాయి, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి తులనాత్మక పరిశీలన చేసి వాటి పూర్తిస్థాయి వివరాలతో సమావేశంలో పాల్గొనాలన్నారు. సమావేశం ముందునాటి రోజు వరకు సంబంధిత శాఖల అధికారులు అన్ని వివరాలతో హాజరుకావాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ దిశ కమిటీ సమావేశానికి సంబంధిత శాఖల అధికారులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలు, అమలు జరుగుతున్న తీరు, వాటి పురోగతి..ఇలా అన్ని వివరాలతో సమావేశానికి హాజరై వెల్లడించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## షెడ్యూల్ ప్రాంత నిబంధనలు పాటించాలి

### - తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్



**తొలి సమయం కొత్తగూడెం జూన్ 21**

కొత్తగూడ భారత రాజ్యాంగంలోని 5 వ షెడ్యూల్ అనుసరించి ప్రత్యేకమైన చట్టాలు, హక్కులు కలిగి ఉండి భూ బాధల యి%శీ%పు నిషేధ చట్టం, 1/70 చట్టలకి వ్యతిరేకంగా ఇందిరామ్మా ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ఏజెన్సీ చట్టలకు విరుద్ధం అని తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ అన్నారు. కొత్తగూడ మండల కేంద్రంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి "తుడుం దెబ్బ " మండల అధ్యక్షులు పూనేం సందీప్ అధ్యక్షత నిర్వహించిన అత్యావసర సమావేశనికి " తుడుం దెబ్బ" రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ పాల్గొన్ని మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలలో ఐదవ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంత చట్టాలను పరిగణంలో తీసుకొనీ ఏజెన్సీలో స్థిర నివాసులైన ఆదివాసులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. స్వాత్రంతం పూర్వం ఈ దేశానికి వలస వచ్చిన ఆర్యులు,డచ్,ఫ్రెంచ్, ముస్లిం - అరబ్బులు,బ్రిటిష్ వారితో తమ జాతి స్వేచ్ఛ కోసం హక్కుల కోసం సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవడం కోసం "జల్-జంగిల్-జమీన్ " మా గూడెం లో - మా రాజ్యం "నినాదంతో ఎంతోమంది ఆదివాసి పోరాట యోధులు తమ జాతి కోసం రక్తం చిందించి అమరులు అవ్వడం జరిగింది. ఆదివాసుల రక్షణ కోసం బ్రిటిష్ ప్రభుత్వం షెడ్యూల్ జిల్లాల చట్టం - 1874 మరియు ఏజెన్సీ రూల్స్ - 1924 ల ను తీసుకోవడం జరిగింది. వారి పోరాట స్పూర్తితో భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత "రాజ్యాంగ ముసాయిదా కమిటీ" సభ్యుడైన "జైపాల్ సింగ్ ముండా"గారి కృషి వల్ల "డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్"గారు భారత రాజ్యాంగంలో 5 వ షెడ్యూల్ మరియు 6 వ షెడ్యూల్ లను రూపొందించడం జరిగింది. కాల క్రమేనా 5 వ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతంలోకి విచ్చలవిడిగా గిరిజనేతరులు వలసలు రావడంతో స్థానికంగా ఉండే ఆదివాసి గిరిజనులు వారి భూములను సంస్కృతి సంప్రదాయాలు హక్కులను కోల్పోవడం జరిగింది. ఇది గమనించిన అప్పటి ప్రభుత్వాలు ఏజెన్సీ ప్రాంత ఆదివాసీల రక్షణ కోసం %యా=% ( భూ బదలాయింపులు నిబంధనలు) 1959,1/70 చట్టాలను తీసుకురావడం జరిగింది. ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో గ్రామ పరిపాలన తీర్మానాలు అభివృద్ధి కార్యక్రమాలుకు మొ వాటికోసం " పేసా చట్టం-1996"ని తీసుకురావడం జరిగింది. ఈ చట్టం ప్రకారం ఏజెన్సీ ప్రాంత%శీ% లో రాజకీయ అధికారాలు అదివాసిల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం "పేసా చట్టం" తీర్మాణాలు కీలకం. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో షెడ్యూల్ ప్రాంతంలో ఏజెన్సీ చట్టాలను, పేసా తీర్మానాలను పరిణాలలోకి తీసుకోకుండా అధికారులు, అధికార పార్టీ నాయకుల దగ్గర చెంచాలుగా మారి ఏజెన్సీ చట్టాలకు హాని చేస్తున్నారు. ఆదివాసీలను కేవలం ఓటు బ్యాంకు కోసం మాత్రమే వాడుకుంటూ వారి హక్కులకు చట్టాలకు హాని తలపెట్టిన రాజకీయ నాయకులకు అతి త్వరలో ఆదివాసి ప్రజలు బుద్ధి చెబుతారని ఏజెన్సీ ప్రాంతనికి హాని కలిగిస్తున్న ఆదివాసీ ప్రజా ప్రతి నిధులు ఆదివాసీ మంత్రి, ఆదివాసీ %మీూా% లు, వారి ప్రాంతానికి రక్షణ కల్పించడంలో విఫల%శీ%మయ్యారు.ఏ నిబంధన ప్రకారం ఏజెన్సీ లోకి వలస వచ్చిన గిరిజనేతరులకు "ఇందిరామ్మా ఇళ్ళు మంజూరు చేస్తున్నారో ఆదివాసీ ప్రజా ప్రతినిధులు ఆదివాసీ ప్రజలకు చెప్పాలని లేకుంటే జాతి ద్రోహులుగా మిగులు తారు అని హెచ్చరించారఏజెన్సీ ప్రాంత రక్షణ కోసం పనిచేస్తున్న ఐటీడీఏ పీఓగార్లు స్పందించి ఏజెన్సీ ప్రాంతం లో "పేసా చట్టం" ధ్వారానే లబ్ది దారుల ఎంపిక జరిగేలా చర్యలు తీసుకోవాలని పేసా కమిటీల తీర్మానాల ద్వారా మాత్రమే "ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, రాజీవ్ యువ వికాసం,భూ భారతి చట్టం - 2025" లో ఆదివాసులను మాత్రమే భాగం చేయాలని లేనియెడల ఆదివాసీ హక్కుల పోరాట సమితి "తుడుం దెబ్బ" దశాల వారి ఉద్యమాలకు సిద్ధమవుతుందని హెచ్చరించారు. కార్యక్రమం లో తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లెల రాము, మహబూబాబాద్ జిల్లా నాయకులు ఈసం నాగేశ్వర్ రావు, పూనేం సందీప్ తుడుం దెబ్బ మండల అధ్యక్షులు కొత్తగూడ, ఈసం వెంకన్న, ఎట్టి సర్వయ్య దొర పటేల్లా సంఘం, ఈసం రంగా రావు పేసా మొబలైజర్, ఈక వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మన పేపర్‌కు ప్రభుత్వం సెకండ్ పేస్ గుర్తింపు రాబోతుంది

దయచేసి మీరు రాసే వార్తలు సాక్షి జ్యోతి ఈనాడు నమస్తే తెలంగాణ పత్రికల్లో ఉంటున్నాయా.. కనీసం ఎన్నడైనా మీరు రాసిన వార్త మన పేపర్ లో వచ్చిన ఇంకో పేపర్ లో కూడా ఉంటే మీరు రిపోర్టర్ అనబడుతారు. గాలి వార్తలు కాదు ఎమ్మెల్యే పోలీస్ ఎమ్మార్వో వార్తలు రావాలి హాస్పిటల్ స్కూల్స్ వార్తలు రావాలి.. మీకు పరిచయం ఉన్నోళ్లు పంపిన వార్తలు పంపుతున్నారు అవ్వి వార్తలు కాదు... ఎవరిని ఉద్దేశించి అంటున్నాను అర్థం చేసుకోవాలి పేపర్ పోషించడం కోసం ఎన్ని ఇబ్బందులు ఉంటాయి అర్థం చేసుకోవాలి, వార్తలు వార్తల్లాగ ఉండాలి నవ్వుకునే విదంగా ఇస్తున్నారు.. పేపర్ అంటే ఆశా మాషా అనుకోవద్దు... ప్లీజ్ భయంతో చెయ్యాలి..

## యోగ ఫర్ ఎర్త్ -వన్ హెల్త్ 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం



**తొలిసమయం , ఇల్లందు.జూన్, 21.**

బారత ప్రభుత్వం ప్రకటించిన యోగ ఫర్ ఎర్త్ ,వన్ హెల్త్ అనే థీమ్ పై 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ హైదరాబాద్ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ పారా లీగల్ వాలంటీర్ సతీష్ ఖండేల్వాల్ ఆధ్వర్యంలో ఇల్లందు సింగరేణి క్రీడా మైదానంలో సూర్య నమస్కారము, సర్వాంగ సనము, పద్మాసనము, వృక్షాసనము, వేయించి వాటి వల్ల పెద్ద పెద్ద రోగాల సమస్యలను జయించవచ్చని యోగా నిజజీవితంలో భాగం కావాలని అన్నారు. ఈ కార్యక్రమములో న్యాయవాది దంతాల ఆనంద్ ప్రముఖ వ్యాపారవేత్త వ్యాసాన్ని జనార్ధన్ పట్టణ ప్రముఖులు వాకర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు సబ్ జైల్లో యోగా దినోత్సవం



**తొలిసమయం, ఇల్లందు.జూన్, 21.**

సిబ్బందికి యోగా తరగతులు నిర్వహించారు. సబ్ జైలు పర్యవేక్షణ అధికారి యన్.చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి మనిషికి తప్పనిసరిగా ఉండవలసింది ఆరోగ్యం అని ఆరోగ్యంగా ఉంటేనే మనం ఏ పనైనా చేయగలమని అన్నారు ఆరోగ్యమే మహాభాగ్యము అన్నారు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా యోగా చేయాలని చెప్పారు.. ఇంకా ఈ కార్యక్రమంలో సిబ్బంది భుజంగరాజు, శ్రీను, రవి, సాంబశివరావు,దూదియ, భాస్కర్, శాంతి స్వరూప్ , నవీన్ లు పాల్గొన్నారు..

## జిల్లాలో రైతు ఖాతాల్లో రూ.153.47 కోట్ల రైతు భరోసా నిధులు జమ: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**తొలి సమయం వరంగల్ జూన్ 21**



రైతులకు పెట్టుబడి సాయం అందించి తద్వారా వారి ఆర్థిక స్థిరత్వాన్ని మెరుగుపరచడానికి తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తున్నదని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదశనివారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ పథకం కింద అర్హులైన రైతులకు ప్రతి ఎకరానికి సంవత్సరానికి రూ. 12,000 పంట పెట్టుబడి సాయం (రెండు విడతల్లో) వారి బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం జమ చేస్తున్నదని,దీన్ని రెండు విడతల్లో (వానా కాలం 6000,యాసంగి సీజన్లకు రూ. 6,000 చొప్పున) అందజేస్తారని. ఈ మొత్తం రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేస్తారని చెప్పారు.రైతు భరోసా కింద ఇప్పటి వరకు వరంగల్ జిల్లాలో 1,52,975 మంది రైతులకు రూ..153.47 కోట్లు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

## ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించబడును

**తొలి సమయం వరంగల్ జూన్ 21**



కంటి పొరల సమస్యలతో బాధపడే వృద్ధుల ఆపరేషన్ కొరకు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసి,డాక్టర్ తోని వారి కంటిని పరీక్షించి వారిని కరీంనగర్ లోని చేల్మెడ ఆనందరావు ఆస్పత్రికి తీసుకువెళ్లి వారికి కంటి లోపల 15వేల లెన్స్,(అద్దం) ఉచితంగా వేసి వారికీ కంటి ఆపరేషన్ ఉచితంగా చేయించడం జరుగుతుంది అలాగే ఆపరేషన్ అనంతరం వారికీ నల్లటి కంటి అద్దాలు,మందులు ఉచితంగానే ఇవ్వబడును,పేషెంట్ కు మరియు పేషెంట్ తో వచ్చే వారికి కూడ భోజనం,ఉచితంగానే పెట్టబడును అలాగే పాలు,బ్రెడ్, పండ్లు కూడా ఉచితంగానే,కంటి ఆపరేషన్ చేయించుకునే వారికోసం తేదీ 23/6/2025 సోమవారం రోజున బస్సు భూపాలపల్లి మెయిన్ రోడ్డు హనుమాన్ టెంపుల్ వద్దకు వస్తుంది కావున వచ్చేవారు ఉదయం 10 గంటల వరకు అక్కడికి రాగలరు అక్కడినుండి కాటారం, మంథని, పెద్దపల్లి, మీదుగా కరీంనగర్ వెళ్తుంది కావున దీనిని గమనించి ఆపరేషన్ చేయించుకోవాలని అనుకునేవారు ఈ ఫోన్ నెంబర్ని 9440903023 సంప్రదించగలరుఏ జిల్లా నుండి అయినా కంటి ఆపరేషన్ కు రావచ్చు వెంట తీసుకరావాల్సినవిఆధార్ కార్డ్ కలర్ జిరాక్స్ లు (3)కలర్ ఫోటో లు(3)ఆపరేషన్ చేయించుకునే వారు మూడు రోజుల నుండి మద్యం మానివేయాలి

## తెలంగాణ కోసం జీవితాన్ని ధారబోసిన మహనీయుడు జయశంకర్ సార్

### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**తొలి సమయం వరంగల్ జూన్ 21**



కేటీఆర్ హైదరాబాద్ తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘన నివాళు లర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని ధారబోసిన మహనీయుడు జయశంకర్ సార్.తెలంగాణ భావజాల వ్యాప్తికి సార్ చేసిన కృషి అసామాన్యం. అంకెలు, లెక్కలతో సహా ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని సహేతుకంగా వివరిస్తూ.. ప్రజలను చైతన్యపరిచిన మహా మనిషి జయశంకర్ గారు అని కేటీఆర్ పేర్కొన్నారు.ఉద్యమ నాయకుడు కేసీఆర్‌కు ఒక గురువులా ఉంటూ.. మలిదశ ఉద్యమాన్ని ముందుకు నడిపించిన సార్ భౌతికంగా మన మధ్య లేకపోవడం తెలంగాణకు తీరని లోటు. తెలంగాణ పోరాటంలో వారి సేవలను గుర్తిస్తూ.. జయశంకర్ సార్ పేరును భూపాలపల్లి జిల్లాకు, వ్యవసాయ విద్యాలయానికి పెట్టి బీఆర్ఎస్ ప్రభుత్వం వారిని గౌరవించుకుంది అని కేటీఆర్ గుర్తు చేశారు. సదా సార్ యాదిలో.. జోహార్ జయశంకర్ సార్! అని కేటీఆర్ నినదించారు.

## కౌశిక్ రెడ్డి అరెస్ట్ కాంగ్రెస్ కక్షపూరిత చర్య

**మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్**

**తొలి సమయం వరంగల్ జూన్ 21**




కౌశిక్ రెడ్డి అక్రమ అరెస్ట్ ను నిరసిస్తూ సుబేదారి పోలీస్ స్టేషన్ ఎదుట మాట్లాడుతూకాంగ్రెస్, బీజేపీ కలిసి బీఆర్ఎస్ నేతలపై అక్రమ,కుట్రపూరిత కేసులు పెడుతున్నారుప్రజల తరపున పోరాడుతున్న కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు లను కేసుల పేరుతో కాంగ్రెస్ సర్కార్ వేదిస్తోంది అయినా ప్రజల తరపున గులాబీ శ్రేణులు పోరాడుతాం జై తెలంగాణ అన్న మా నాయకులపై పోలీసులు దురుసుగా ప్రవర్తించారు గులాబీ శ్రేణుల అక్రమ అరెస్ట్ లను ఖండిస్తున్నాం.కేసులకు అక్రమ అరెస్ట్ లకు భయపడం కౌశిక్ రెడ్డి ని అరెస్ట్ చేసిన తీరును, పోలీసులు, కాంగ్రెస్ ప్రభుత్వ%శీ% ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను ప్రజా క్షేత్రంలో ఎండగడుతాం.

# యోగా భారతీయ వారసత్వ సంపద

### వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**తొలి సమయం వరంగల్ జూన్ 21**

హనుమకొండ: యోగా భారతీయ వారసత్వ సంపద అని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు.శనివారం హనుమ కొండలోని చారిత్రక వేయి స్తంభాల దేవాలయంలో ఆయుష్, పురావస్తు, వైద్య ఆరోగ్యశాఖల ఆధ్వర్యంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, యోగా గురువులు, యోగా సాధకులు, ఎన్సిసి కేడేట్లు, తదితరులు పాల్గొన్నారు.ఆలయ ప్రాంగణంలో యోగాకు సంబంధించిన పలు ఆసనాలను వేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ యోగాను ఐక్యరాజ్య సమితి 177 దేశాల అనుమతితో జూన్ 21ని అంతర్జాతీయ యోగా దినోత్స వంగా ప్రకటించిందన్నారు. యోగాను అంతర్జాతీయ దినోత్సవం నిర్వహించడం భారతీయులందరికీ గర్వకారణమ న్నారు. యోగా ద్వారా శరీరము, మనసు, ఆత్మ ఏకమై మనలో పాజిటివిటీని పెంపొందిస్తుందని, నెగిటివిటీ ని దూరం చేస్తుందన్నారు. యోగా ద్వారా మంచి ఆలోచనా దృక్పథం ఏర్పడుతుందన్నారు. ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యోగా శిక్షణ కేంద్రాల సమాచారం అందించినట్లయితే యోగా నేర్చుకోవాలి అనుకునే వారికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. యోగా సాధన చేయడం ద్వారా శరీరం వింటుందన్నారు. యోగా చేయకపోతే శరీరం చెప్పినట్టు వినాల్సి వస్తుందన్నారు. మనల్ని మనం కాపాడుకోవడానికి యోగా ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. మన పూర్వీకులు మన శరీరంలోని ప్రతి అవయవాన్ని కదిలించి, ప్రసరణను మెరుగుపరిచే అద్భుతమైన యోగాను మనకు అందించారని పేర్కొన్నారు. అనంతరం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు శ్రద్ధ కనబరచాలని పేర్కొన్నారు. ఆరోగ్య సంరక్షణకు ప్రతి ఒక్కరూ యోగా, వ్యాయామం తప్పనిసరిగా చేయాలన్నారు. యోగా శిక్షణకు మరిన్ని కేంద్రాల్లో అందుబాటులోకి రావాలన్నారు.అంతర్జాతీయ యోగా దినోత్సవం లో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎన్సిసి గ్రూప్ కమాండర్ కల్నల్, వీర్ చక్ర అవార్డు గ్రహీత సచిన్ నింబాల్కర్, హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, ఇతర శాఖల అధికారులు, యోగా గురువులు, సాధకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల నమోదు పెరగాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**తొలి సమయం వరంగల్ జూన్ 21**

హనుమకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల ప్రవేశాల నమోదు పెరగాలని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్‌హాలులో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, వివిధ సంక్షేమ గురుకుల కళాశాలలో విద్యార్థుల నమోదు శాతం,రవాణా సదుపాయం, గురుకుల కళాశాలల్లో ఏర్పాటు చేయాల్సిన వసతుల కల్పనపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కళాశాలల్లో ఎంతమంది విద్యార్థులు చేరారు,ఇంకా ఎంత మంది చేరనున్నారు, ఏయే కళాశాలల్లో ఎంత మంది విద్యార్థుల సంఖ్య ఉంది, ఎంత మంది బోధనా సిబ్బంది ఉన్నారు, గురుకులాల్లో గత విద్యా సంవత్సరంలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు,జూనియర్ కళాశా లలకు సమీపంలో ఎన్ని గురుకుల హాస్టల్స్ ఉన్నాయి, కళాశాలలకు బస్ సౌకర్యాలు ఉన్నాయా అని అధికారులు, ప్రిన్సిపాల్స్ ను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివే విద్యార్థులకు ఆర్టీసీ బస్సు సౌకర్యం ఉండాలని అన్నారు. విద్యార్థుల సంఖ్యను బట్టి కళాశాలలకు సమీపంలో ఉన్న హాస్టల్స్ లో ఇంకా సీట్లు పెంచేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదివిన విద్యార్థులు ఏయే కళాశాలల్లో చేరారనే వివరాలను తనకు వారం రోజుల్లో నివేదికను అందజేయాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారిని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి గోపాల్ మాట్లాడుతూ జిల్లాలో 9 ప్రభుత్వ



జూనియర్ కళాశాలలు ఉన్నాయని తెలిపారు. జూనియర్ కళాశాలల్లో ఇప్పటి వరకూ 1867 ప్రవేశాల సంఖ్య నమోదైయిందన్నారు. ఇంకా నమోదు శాతం పెరుగుతుందన్నారు.ఈ సమావేశంలో ఎస్సీ వెల్ఫేర్ డిడి నిర్మల, ట్రైబల్ వెల్ఫేర్ డిడి ప్రేమ కళ, బీసీ వెల్ఫేర్ డిడి లక్ష్మణ్, ఆర్టీసీ ఆర్ ఎం ధరమ్ సింగ్, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

### రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**తొలి సమయం మహబూబాబాద్ జూన్ 21:**

బయ్యారం మండలం, కంబాలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీల పంపిణీ, బయ్యారం మండల కేంద్రం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కోసం భూమి పూజ చేసి, గొల్లగూడెం బ్రిడ్జి , బీటీ రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన, కొత్తపేట గ్రామంలో 3. కోట్ల20 ఐదు లక్షలతో హాస్టల్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం ఇందిరమ్మ ప్రభుత్వం ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తు ఉందని అన్నారు, గతం 10 సంవత్సరాలలో సొంత ఇంటి నిర్మాణం కోసం ఎలాంటి పథకాలు ప్రవేశపెట్ట లేదని ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదవాడి సొంత ఇంటి కల సహకారం చేయడానికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకం ప్రవేశపెట్టి అర్హులైన ప్రతి ఒక్క పేదవారికి ఇండ్లు మంజూరు చేసి నిర్మించడం జరుగుతుందని అన్నారు, మొదటి విడతలో ప్రతి నియోజకవర్గానికి 3500, 1వెయ్య కలిపి 4500 ఇందిరమ్మ గృహాల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, అనంతరం విడతల వారీగా ప్రతి ఒక్కరికి సొంత ఇంటిని నిర్మించి ఇవ్వడం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు,రైతు భరోసా పథకం కింద రైతులకు పెట్టుబడి సహాయం మంజూరు చేయడం రైతు రుణమాఫీ రైతు బీమా రైతు సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు, మహిళా సాధికారత కోసం ఇందిరా మహిళా శక్తి క్రింద మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం పెట్రోల్ పంపులు నిర్వహణ, ఆర్టీసీ బస్సుల నిర్వహణ, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల ఏర్పాటు చేయడం జరిగిందని,ఆరు గ్యారెంటీ ల ద్వారా అన్ని వర్గాల అభివృద్ధికి ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు,బయ్యారం మండల కేంద్రంలో ఇందిరమ్మ లబ్ధిదారురాలు బరిగెల ఉపేంద్ర భర్త ఉపేందర్ ఇంటి నిర్మాణం కోసం భూమి పూజ చేసి వారికి నూతన వస్త్ర లను అందజేశారు, వేగంగా ప్రభుత్వ సూచించిన ప్రకారం ఇంటి నిర్మాణాన్ని చేపట్టి ఆన్లైన్ ద్వారా డబ్బులు జమ చేయడం జరుగుతుందని వారికి సూచించారు,ప్రభుత్వం ఎడ్యుకేషన్, హెల్త్ లపై ప్రత్యేక శ్రద్ధ వహించిందని అందులో భాగంగానే కొత్తపేట లో . మూడు కోట్ల, 25 లక్షల వ్యయంతో వసతి గృహం నిర్మాణం కోసం శంకుస్థాపనలు చేయడం జరిగిందని అన్నారు, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్,ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, లు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తమ నియోజకవర్గంపై ప్రత్యేక శ్రద్ధ వహించి అభివృద్ధికి సహకరించినందుకు మంత్రిగారికి కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ కె వీరబ్రహ్మాచారి, రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిపిఓ హరిప్రసాద్, ప్రాథమిక సహకార సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, హౌసింగ్ పీడీ రాజయ్య, అన్ని విభాగాల జిల్లా అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101